

TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాదాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-250 పేజీలు:-4 ఆదివారం 23-08-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD | HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## కెనడా కీలక నిర్ణయం.. అమెరికాతో వాణిజ్య చర్చలు బంద్

- ★చివరి నిమిషం షరతులు అన్యాయమన్న కెనడా ప్రధాని
- ★2,000 కోట్ల డాలర్ల కెనడా ఉత్పత్తులపై 50 శాతం టారిఫ్
- ★కెనడా ఎగుమతుల్లో 72 శాతం అమెరికాకే వెళ్తున్నాయి
- ★గత ఏడాది ఇరు దేశాల మధ్య 880 బిలియన్ డాలర్ల వాణిజ్యం
- ★చర్చలకు గడువు పొడిగించినా కుదరని ఒప్పందం



అమెరికా-కెనడా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు మరింత ముదిరాయి. అమెరికాతో వాణిజ్య చర్చలను కెనడా ప్రధాని మార్క్ కార్నీ నిలిపివేశారు. చివరి దశ చర్చల్లో అమెరికా ప్రతిపాదించిన కొత్త షరతులు అన్యాయంగా, ఆర్థికంగా నష్టదాయకంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. - మిగతా 2 లో

## యుద్ధానికి ముగింపు పలుకుదాం.. ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడి సందేశం

- ●శక్తిమంతంగా, గౌరవంగా ఉన్నప్పుడే ముగించడం మేలని వ్యాఖ్య
- ●అమెరికాను ప్రపంచమంతా ద్వేషిస్తోందన్న పెజెష్కియాన్
- ●కొనసాగుతున్న ప్రతిష్ఠంభన.. మధ్యవర్తిత్వం చేస్తున్న ఒమన్



అమెరికాతో నెలల తరబడి కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని ఇరాన్ పిలుపునిచ్చింది. తాము శక్తిమంతమైన, గౌరవప్రదమైన స్థితిలో ఉన్నప్పుడే యుద్ధాన్ని ముగించడం మేలని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం వైద్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. "మనం శక్తిమంతంగా, గౌరవంగా ఉన్న ఈ సమయంలోనే యుద్ధానికి ముగింపు పలకడం ఉత్తమం" అని పెజెష్కియాన్ అన్నారు. ఈ పోరాటంలో ఇరాన్ - మిగతా 2 లో

## తెలంగాణ విద్యార్థులంటే లెక్కలేదా?.. రాహుల్ గాంధీపై కేటీఆర్, కవిత ఫైర్



- ●విద్యార్థులపై పోలీసుల చర్యలపై రాహుల్ మౌనాన్ని ప్రశ్నించిన కేటీఆర్, కవిత
- ●ఢిల్లీలో ధర్నా చేసి, తెలంగాణ ఘటనలపై స్పందించకపోవడం ద్వంద్వ వైఖరి అని విమర్శ
- ●మహబూబాబాద్‌లో విద్యార్థుల గొంతు పట్టుకున్న పోలీసుల వీడియోపై ఆగ్రహం
- ●రేవంత్ రెడ్డి ఇంటి వద్ద రాహుల్ ధర్నా చేయగలరా అని కేటీఆర్ నిలదీత

తెలంగాణలో విద్యార్థులపై పోలీసుల చర్యల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మౌనం వహించడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ - మిగతా 2 లో

## మంత్రి కొండా సురేఖపై వేటుకు రంగం సిద్ధం?



- ❖కుమార్తె వ్యాఖ్యల వివాదమే ప్రధాన కారణం
- ❖సురేఖను తప్పించాలని పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేల డిమాండ్
- ❖సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన నుంచి వచ్చాక తుది నిర్ణయం

తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేటు వేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధమైనట్లు - మిగతా 2 లో

# జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీకి రేవంత్ ప్లాన్?

- ▶▶కేంద్రం అందుకే అనుమతి నిరాకరించిందా?
- ▶▶రేవంత్ రెడ్డి అమెరికా టూర్‌కు కేంద్ర అనుమతి నిరాకరణ
- ▶▶జేడీ వాన్స్, మమ్దానీలతో సమావేశానికి రేవంత్ ప్లాన్ చేసినట్లు సమాచారం
- ▶▶ఆ విషయాన్ని విదేశాంగ శాఖకు వెల్లడించలేదని సమాచారం
- ▶▶అందుకే అనుమతి నిరాకరించినట్లు ఎన్డీటీవీ కథనం



2లో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిన విషయం తెలిసిందే. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, న్యూయార్క్ మేయర్

## టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది



- ●సుంకాలే తనకెంతో ఇష్టమైన పదమని చెప్పిన అమెరికా అధ్యక్షుడు
- ●విదేశీ కంపెనీలు అమెరికాలోనే కార్ల ఫ్యాక్టరీలు నిర్మిస్తున్నాయని వెల్లడి
- ●టారిఫ్‌ల వల్లే దేశంలోకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని వివరణ
- ●డెమొక్రాట్లు గెలిస్తే పన్నులు పెరిగి, ఉద్యోగాలు పోతాయని హెచ్చరిక

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన టారిఫ్‌ల (సుంకాలు) విధానాన్ని బలంగా సమర్థించుకున్నారు. దిగుమతులపై విధించిన సుంకాల - మిగతా 2 లో

## సెప్టెంబర్ 1 నుంచి విమానాశ్రయాల్లో కొత్త రూల్

ఇకపై అంతా డిజిటల్!



- ➢ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద ఫిజికల్ బోర్డింగ్ పాస్ తప్పనిసరి కాదు
- ➢డిజిటల్ లేదా ఈ-బోర్డింగ్ పాస్‌తోనే క్లియరెన్స్ పొందవచ్చు
- ➢బోర్డింగ్ పాస్‌పై స్టాంపింగ్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసిన ప్రభుత్వం
- ➢దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఈ మార్పులు అమలు

విదేశాలకు ప్రయాణించే భారతీయులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. - మిగతా 2 లో

# అజార్ 'త్యాగం' పేరుతో యువతకు ఉగ్రవాదం ఎర

- ▶▶కరడుగట్టిన ఉగ్రవాది మసూద్ అజార్ ప్రచారంపై భారత నిఘా సంస్థలు అప్రమత్తం
- ▶▶అతడి ప్రసంగాలతో యువతను ఆకర్షిస్తున్న జైషే మహ్మద్
- ▶▶కొత్తవారికి అజార్ ప్రసంగాలను పదేపదే వినిపిస్తున్నట్లు గుర్తింపు
- ▶▶కుటుంబ సభ్యుల మరణాలను 'త్యాగం'గా చూపుతున్న జైష్
- ▶▶ప్రతీకారం పేరుతో యువతను రెచ్చగొడుతున్నట్లు నిఘా వర్గాల వెల్లడి



2లో

ఆపరేషన్ సిందూర్ తర్వాత జైషే మహ్మద్ అధినేత మసూద్ అజార్ పేరుతో సాగుతున్న ప్రచారంపై భారత నిఘా సంస్థలు అప్రమత్తమయ్యాయి. అజార్ ఆరోగ్యం క్షీణించిందన్న ప్రచారం నేపథ్యంలో అతడు బహిరంగంగా కనిపించడం

## ఆయుర్వేద చికిత్స కోసం కేరళ చేరుకున్న పవన్ కల్యాణ్



- ★భుజానికి ఆయుర్వేద వైద్యం చేయించుకోనున్న పవన్
- ★త్రిస్సూర్ సమీపంలోని ఆసుపత్రిలో ప్రత్యేక థెరపీ
- ★ఇటీవలే భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న జనసేనాని
- ★కొచ్చి విమానాశ్రయం నుంచి నేరుగా ఆసుపత్రికి పయనం

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కేరళ చేరుకున్నారు. - మిగతా 2 లో

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త

- ▶▶10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ వచ్చేసింది!
- ▶▶విడుదలైన ఏపీ జాబ్ క్యాలెండర్
- ▶▶4 దశల్లో 10,060 ఉద్యోగాల భర్తీ
- ▶▶సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వరుసగా నోటిఫికేషన్లు
- ▶▶ఉన్నత విద్యాశాఖలో ఇప్పటికే 1,500 పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం



2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ప్రభుత్వం భారీ శుభవార్త అందించింది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 10,060 పోస్టులను భర్తీ చేసేందుకు ఉద్దేశించిన "జాబ్ క్యాలెండర్-2026"ను విడుదల చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఆగస్టు 22, 2026న జీవో నెం.81ను జారీ చేశారు. ఈ నియామక ప్రక్రియను నాలుగు విడతల్లో పూర్తి చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఏపీపీఎస్సీ, ఏపీఎస్ఎల్పీఆర్బీ (పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు), డీఎస్సీ వంటి నియామక సంస్థల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.

## నారా లోకేశ్ విద్యార్థుల్లో విద్యార్థిగా టీచర్లలో టీచర్ గా..!



- ▶విద్యావ్యవస్థలోని సమస్యలను తెలుసుకునేందుకు మంత్రి లోకేశ్ వినూత్న ప్రయత్నం
- ▶విద్యార్థులతో విద్యార్థిలా, ఉపాధ్యాయులతో ఉపాధ్యాయుడిలా మమేకం
- ▶విశాఖలో ఆధునికీకరించిన పాఠశాలను ప్రారంభించి, విద్యార్థులతో సరదాగా ముచ్చట
- ▶విజయనగరంలో ఉపాధ్యాయులతో కలిసి కెమిస్ట్రీ క్లాస్‌లో కూర్చున్న వైనం

విద్యావ్యవస్థలో క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకునేందుకు రాష్ట్ర విద్యాశాఖ - మిగతా 2 లో

## ఆయుర్వేద చికిత్స కోసం కేరళ చేరుకున్న పవన్ కల్యాణ్

మొదటి పేజీ తరువాయి – ఇటీవల ముంబైలో శస్త్రచికిత్స చేయించుకున్న తన కుడి భుజానికి తదుపరి చికిత్సలో భాగంగా ఆయన ఆయుర్వేద వైద్యాన్ని ఆశ్రయించారు. శనివారం సాయంత్రం కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్న ఆయన, అక్కడి నుంచి నేరుగా త్రిస్సూర్ బయలుదేరి వెళ్లారు. త్రిస్సూర్ సమీపంలో ఉన్న ఒక ప్రముఖ ఆయుర్వేద వైద్యశాలలో పవన్ కల్యాణ్ చేరారు. అక్కడ ప్రత్యేక థెరపీ ద్వారా ఆయనకు చికిత్స అందించనున్నారు. కొంతకాలంగా భుజం నొప్పితో బాధపడుతున్న పవన్ కల్యాణ్‌కు ఇటీవలే శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. దానికి కొనసాగింపుగా, పూర్తిస్థాయిలో కోలుకునేందుకు ఆయన ఈ ఆయుర్వేద చికిత్స తీసుకోనున్నట్లు సమాచారం. ఈ పర్యటన పూర్తిగా వ్యక్తిగతమైనదని, చికిత్స పూర్తయ్యే వరకు ఆయన వైద్యుల పర్యవేక్షణలోనే ఉండనున్నారని తెలుస్తోంది. పవన్ కల్యాణ్ వెంట పార్టీకి చెందిన కొందరు ముఖ్య నేతలు కూడా కేరళ వెళ్లినట్లు సమాచారం.ఽ

## తెలంగాణ విద్యార్థులంటే లెక్కలేదా?.. రాహుల్ గాంధీపై కేటీఆర్, కవిత ఫైర్

మొదటి పేజీ తరువాయి – ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఢిల్లీలో విద్యార్థుల కోసం ధర్నా చేసిన రాహుల్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన తెలంగాణలో జరుగుతున్న దాడులపై స్పందించకపోవడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని వారు ఆరోపించారు. శుక్రవారం కేటీఆర్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ రాహుల్ గాంధీ తీరును తప్పుబట్టారు. "దేశంలో రెండు రకాల భారతాలు ఉన్నాయి. ఒకచోట విద్యార్థులపై లాఠీఛార్జ్ జరిగితే రాహుల్ గాంధీ ప్రశ్నిస్తారు, ధర్నాలు చేస్తారు. కానీ, కాంగ్రెస్ పాలనలో ఉన్న తెలంగాణలో విద్యార్థులను ఈడ్చుకెళ్తూ, గొంతు పట్టుకొని హింసిస్తున్నా పట్టించుకోరు. ఢిల్లీ తరహాలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తారా? లేక తెలంగాణ విద్యార్థులంటే మీకు లెక్కలేదా?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ఇదే అంశంపై ఎమ్మెల్సీ కవిత కూడా స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 19న మహబూబాబాద్‌లో పాలిటెక్నిక్ విద్యార్థి గొంతును ఓ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పట్టుకున్న వీడియోను ప్రస్తావిస్తూ ఆమె విమర్శలు గుప్పించారు. "ఢిల్లీ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎఫ్ఐఆర్ కోసం వెళ్లిన రాహుల్, తెలంగాణ ఘటనలపై ఎందుకు మౌనం వహిస్తున్నారు? ఇక్కడి విద్యార్థులను నేరస్థుల్లా చూస్తున్నారు. ఢిల్లీకి మీ ఆవేశం, తెలంగాణకు మీ మౌనం.. విద్యార్థులు మీ నుంచి ఇంతకంటే మెరుగైన తీరును ఆశిస్తున్నారు" అని కవిత అన్నారు.ఽ

## మంత్రి కొండా సురేఖపై వేటుకు రంగం సిద్ధం?

మొదటి పేజీ తరువాయి – విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యల వివాదం, పార్టీలో అంతర్గత విభేదాల నేపథ్యంలో సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత ఈ మేరకు అధికారిక ప్రక్రియ ప్రారంభం కానుంది. కొండా సురేఖ కుమార్తె సుస్మిత ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డిని అహంకారిగా అభివర్ణిస్తూ, తెలంగాణ కాంగ్రెస్‌ను 'తెలుగుదేశం కాంగ్రెస్'గా మార్చేశారని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సురేఖకు షోకాజ్ నోటీసు ఇవ్వగా, తన కుమార్తె వ్యాఖ్యలు వ్యక్తిగతమని, వాటితో తనకు సంబంధం లేదని ఆమె బదులిచ్చారు. అయితే, కుమార్తె వ్యాఖ్యలను ఖండించకపోవడం, సీఎం పాల్గొన్న కార్యక్రమాలకు గైర్హాజరు కావడం వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఈ పరిణామాల మధ్య, ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాలకు చెందిన సుమారు 20 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుక్రవారం సమావేశమయ్యారు. కొండా సురేఖను మంత్రివర్గం నుంచి, పార్టీ నుంచి తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఇలయ్య, ఎమ్మెల్యే వేముల వీరేశం వంటి నేతలు మాట్లాడుతూ.. పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే అంతర్గత విమర్శలపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే సురేఖపై చర్యలకు ఉపక్రమించినట్లు సమాచారం. ఈ నిర్ణయాన్ని అధిష్ఠానం ఇప్పటికే సీఎంకు తెలియజేసింది. సీఎం తిరిగి రాగానే గవర్నర్‌కు సిఫార్సు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం తిరిగి రానున్నారు. ఆయన వచ్చాక తుది నిర్ణయం తీసుకుంటారు.

## సెప్టెంబర్ 1 నుంచి విమానాశ్రయాల్లో కొత్త రూల్

మొదటి పేజీ తరువాయి – విమానాశ్రయాల్లో ఇమ్మిగ్రేషన్ ప్రక్రియను మరింత సరళతరం చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. 2026 సెప్టెంబర్ 1 నుంచి అంతర్జాతీయ ప్రయాణికులు ఇమ్మిగ్రేషన్ కౌంటర్ల వద్ద భౌతిక (ఫిజికల్) బోర్డింగ్ పాసులను సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. నూతన నిబంధనల ప్రకారం, ప్రయాణికులు తమ డిజిటల్ లేదా ఈ-బోర్డింగ్ పాస్‌లను చూపించి ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్ పొందవచ్చు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న బోర్డింగ్ పాస్‌లపై ముద్రలు (స్టాంపింగ్) వేసే పద్ధతికి స్వస్తి పలకనున్నట్లు బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ ప్రకటించింది. ఒకవేళ ప్రయాణికుల వద్ద భౌతిక బోర్డింగ్ పాస్‌లు ఉన్నప్పటికీ వాటిని అనుమతిస్తారు, కానీ వాటిపై ఎలాంటి స్టాంపులు వేయరు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఈ మార్పు అమల్లోకి రానుందని ఢిల్లీలోని ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ) ఒక అంతర్గత నోట్‌లో ధృవీకరించింది. ప్రస్తుత స్టాంపింగ్ విధానం వల్ల ప్రయాణికులు అసౌకర్యానికి గురికావడంతో పాటు, అప్పుడప్పుడు ముద్రలు వేయడంలో పొరపాట్లు జరుగుతున్నాయని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ గుర్తించింది. ఈ ఇబ్బందులను అధిగమించి, ప్రయాణాన్ని మరింత సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ కొత్త నిబంధనపై విమానాశ్రయ యాజమాన్యాలు, సీఐఎస్ఎఫ్ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని బ్యూరో ఆఫ్ ఇమ్మిగ్రేషన్ అన్ని భాగస్వామ్య పక్షాలను ఆదేశించింది. సెప్టెంబర్ 1 నుంచి ఈ ప్రక్రియ ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

## కెనడా కీలక నిర్ణయం.. అమెరికాతో వాణిజ్య చర్చలు బంద్

మొదటి పేజీ తరువాయి – మరోవైపు కెనడా నుంచి వచ్చే సుమారు 2,000 కోట్ల డాలర్ల విలువైన ఉత్పత్తులపై 50 శాతం టారిఫ్ విధించేందుకు అమెరికా సిద్ధమైంది. అమెరికా వాణిజ్య ప్రతినిధి జేమిసన్ గ్రీర్ మాట్లాడుతూ.. కెనడాకు ఇతర ప్రధాన ఎగుమతి దేశాల కంటే మెరుగైన వాణిజ్య సదుపాయాలు కల్పించేందుకు అమెరికా ముందుకొచ్చిందన్నారు. అయితే కెనడా చివరి నిమిషంలో కొత్త డిమాండ్లు చేయడంతో పాటు గతంలో ఇచ్చిన కొన్ని హామీల నుంచి వెనక్కి తగ్గిందని ఆరోపించారు. కెనడా ప్రధాని కార్నీ మాత్రం అమెరికా చివరి నిమిషంలో మార్చిన నిబంధనలు న్యాయబద్ధంగా లేవని అన్నారు. వాటితో ఆర్థికంగా నష్టమేనని పేర్కొన్నారు. కెనడా కార్మికులు, వ్యాపారాలకు అదనపు మద్దతు ప్రకటించనున్నట్లు తెలిపారు. అమెరికా విధించనున్న 50 శాతం టారిఫ్‌లు కెనడా నుంచి అమెరికాకు ఏటా వెళ్లే మొత్తం ఎగుమతుల్లో దాదాపు 5 శాతాన్ని ప్రభావితం చేయనున్నాయి. హాకీ స్టిక్స్ నుంచి వైద్య పరికరాల వరకు పలు ఉత్పత్తులపై ఈ ప్రభావం పడనుంది. చర్చలు కొనసాగేందుకు ట్రంప్ టారిఫ్ గడువును మూడు రోజులు పొడిగించినా ఒప్పందం కుదరలేదు. గత ఏడాది అమెరికా-కెనడా మధ్య వస్తువులు, సేవల వాణిజ్యం 880 బిలియన్ డాలర్లకు చేరింది. కెనడా ఎగుమతుల్లో దాదాపు 72 శాతం అమెరికాకే వెళ్తున్నాయి. దశాబ్దాలుగా ఇరు దేశాల మధ్య వాణిజ్య వివాదాలు ఉన్నప్పటికీ సన్నిహిత మిత్రదేశాలుగా కొనసాగాయి. అయితే కెనడాను అమెరికాలో 51వ రాష్ట్రంగా మార్చాలంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు, తాజాగా టారిఫ్‌ల పెంపు రెండు దేశాల సంబంధాల్లో కొత్త ఉద్రిక్తతలకు దారితీశాయి.

## యుద్ధానికి ముగింపు పలుకుదాం.. ట్రంప్‌కు ఇరాన్ అధ్యక్షుడి సందేశం



మొదటి పేజీ తరువాయి – విజయం సాధించిందని ప్రపంచం గుర్తించిందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించి అమెరికా పాఠశాలలు, ఆసుపత్రులపై దాడులు చేస్తోందని, అందుకే ప్రపంచవ్యాప్తంగా అమెరికా పట్ల ద్వేషం పెరిగిపోయిందని ఆరోపించారు. ఈ ఏడాది ఆరంభంలో అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులతో ప్రారంభమైన ఈ సంఘర్షణ, ప్రస్తుతం ప్రతిష్ఠంభనలో కొనసాగుతోంది. హర్మూజ్ జలసంధిలో ఇబ్బందులు, అమెరికా నౌకాదళ దిగ్బంధనం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. మరోవైపు, వాషింగ్టన్ ఆర్థిక ఒత్తిడిని తీవ్రతరం చేస్తూ కొత్త ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతోంది. చర్చలకు మార్గం సుగమం చేసేందుకు ఒమన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కొనసాగిస్తోంది. జూన్‌లో అమెరికాతో కుదిరిన అవగాహన ఒప్పందంలో ఇరాన్ లొంగిపోయినట్లు ఎలాంటి నిబంధనలు లేవని ఆయన స్పష్టం చేశారు. బెదిరింపులకు తలొగ్గేది లేదని, అవసరమైతే గట్టిగా బదులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. దేశంలో ఆర్థిక ఒత్తిళ్లు, అంతర్జాతీయంగా ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో, శక్తిమంతమైన స్థితి నుంచే తాము శాంతి చర్చలకు సిద్ధమనే సంకేతాలు పంపేందుకే టెహ్రాన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

## నారా లోకేశ్.. విద్యార్థుల్లో విద్యార్థిగా.. టీచర్లలో టీచర్ గా..! ఫొటోలు ఇవిగో!

మొదటి పేజీ తరువాయి – మంత్రి నారా లోకేశ్ అనుసరిస్తున్న వినూత్న పంథా అందరినీ ఆకట్టుకుంటోంది. సంప్రదాయ పర్యటనలకు భిన్నంగా, ఎలాంటి ఆర్భాటాలు లేకుండా ఆయన నేరుగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మమేకమవుతున్నారు. వారిలో ఒకరిగా కలిసిపోయి, సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడికక్కడే పరిష్కారాలకు చొరవ చూపుతున్నారు. "ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్" రూపకల్పనే లక్ష్యంగా ఆయన చేస్తున్న ఈ ప్రయత్నం విద్యావర్గాల్లో కొత్త ఆశలు రేపుతోంది. విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గంలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దివీస్ సంస్థ సహకారంతో ఆధునీకరించిన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. గతంలో తాను ఈ పాఠశాలను సందర్శించినప్పుడు క్రీడా మైదానం మోకాలి లోతు నీటిలో ఉండటాన్ని గమనించారు. విద్యార్థుల ఇబ్బందులను అర్థం చేసుకుని, దివీస్ యాజమాన్యంతో మాట్లాడి అత్యాధునిక సౌకర్యాలతో పాఠశాలను అభివృద్ధి చేసేలా ఒప్పించారు. నేడు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మారిన తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆధునాతన ప్లేగ్రౌండ్‌ను చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, ప్రసంగాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు మైక్ అందించి వారి అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకున్నారు. వారు అడిగిన సరదా ప్రశ్నలకు అంతే ఉత్సాహంగా సమాధానాలిచ్చి వారిలో ఒకరిగా కలిసిపోయారు. అనంతరం విజయనగరం పర్యటనలోనూ లోకేశ్ తన ప్రత్యేకతను చాటుకున్నారు. దాసన్నపేట బాలికోన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. అక్కడ ఉపాధ్యాయులకు కెమిస్ట్రీపై పునశ్చరణ తరగతులు జరుగుతుండగా, వారికి ఎలాంటి ఆటంకం కలిగించకుండా నిశ్శబ్దంగా వెళ్లి ఉపాధ్యాయుల మధ్య కూర్చున్నారు. శ్రద్ధగా పాఠం వింటూనే, విరామ సమయంలో వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన అంశాలపై తక్షణమే



ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కార మార్గాలను అన్వేషించారు. మంత్రి హోదాను పక్కనపెట్టి, క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకునేందుకు లోకేశ్ అనుసరిస్తున్న ఈ ఆచరణాత్మక విధానంపై ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది సమస్యల పరిష్కారం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని అభిప్రాయపడుతున్నారు.

# ఏపీలో నిరుద్యోగులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి – ప్రభుత్వ ప్రాధాన్యతలైన మౌలిక సదుపాయాల కల్పన, విద్య, సంక్షేమం, శాంతిభద్రతల పరిరక్షణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని, "స్వర్ణాంధ్రప్రదేశ్2047" లక్ష్యాలకు అనుగుణంగా ఈ పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 10,060 పోస్టులను నాలుగు దశల్లో భర్తీ చేయనుండగా, వాటి షెడ్యూల్ కింది విధంగా ఉంది:

మొదటి విడత: 1,523 పోస్టులు (ఇప్పటికే ఉన్నత విద్యా శాఖ 2026 మే 15న నోటిఫికేషన్ జారీ చేసింది).

రెండో విడత: 3,231 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 సెప్టెంబర్ 15).

మూడో విడత: 2,311 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 అక్టోబర్ 15).

నాలుగో విడత: 2,995 పోస్టులు (నోటిఫికేషన్ తేదీ: 2026 అక్టోబర్ 15).

ఇప్పటికే తొలి దశ నోటిఫికేషన్ జారీ కాగా, మిగతా మూడు దశల వివరాలు ఇవిగో!

రెండో విడత: 3,231 పోస్టులు (నోటిఫికేషన్: 2026 సెప్టెంబర్ 15)

సెప్టెంబర్‌లో జారీ చేయనున్న ఈ నోటిఫికేషన్‌లో గ్రూప్-1 సర్వీసులతో పాటు పోలీస్ శాఖలో అత్యధిక పోస్టులు ఉన్నాయి.

సెప్టెంబర్‌లో జారీ చేయనున్న ఈ నోటిఫికేషన్‌లో గ్రూప్-1 సర్వీసులతో పాటు పోలీస్ శాఖలో అత్యధిక పోస్టులు ఉన్నాయి.

గ్రూప్-1 సర్వీసులు (149 పోస్టులు): డిప్యూటీ కలెక్టర్: 11 డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ): 36 అసిస్టెంట్ కమిషనర్ (ఎస్టీ): 14 మున్సిపల్ కమిషనర్ గ్రేడ్-××: 12 డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్: 35 డిప్యూటీ రిజిస్ట్రార్ (సహకార శాఖ): 10

ఇతర కీలక పోస్టులు (3,082): పోలీస్ శాఖ: సివిల్ ఎస్సై (182), ఏఆర్ ఎస్సై (116), సివిల్ కానిస్టేబుల్స్ (542), ఏఆర్ కానిస్టేబుల్స్ (205), కమ్యూనికేషన్ కానిస్టేబుల్స్ (200), ఏపీఎస్పీ ఎస్సై (71), ఏపీఎస్పీ కానిస్టేబుల్స్ (80) సహా మొత్తం 1,500కు పైగా పోస్టులున్నాయి.

ఇతర శాఖలు: వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (164), అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ (196), ఫైర్‌మెన్ (158), జైలు వార్డర్లు (171), హార్టికల్చర్ ఆఫీసర్ (45), ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్-××× (దేవాదాయ శాఖ) (104).

మూడో విడత: 2,311 పోస్టులు (నోటిఫికేషన్: 2026 అక్టోబర్ 15)

ఈ దశలో గ్రూప్-2, ఇంజనీరింగ్, ప్రొహిబిషన్ శాఖల్లోని కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు.

గ్రూప్-2 సర్వీసులు (673 పోస్టులు): డిప్యూటీ తహశీల్దార్: 200 డిప్యూటీ మండల పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్: 176 గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ ఆఫీసర్ (జీఎస్టీఓ): 40 ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ సబ్-ఇన్‌స్పెక్టర్: 25 సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-××: 7 సచివాలయం, హెచ్ఓడీలలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు, అకౌంటెంట్లు.

ఇంజనీరింగ్, ఇతర పోస్టులు (1,638): అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఏఈఈ): ఇరిగేషన్ (224), పంచాయతీరాజ్ (100), గ్రామీణ నీటి సరఫరా (73), ఆర్‌డబీ (75) సహా పలు శాఖల్లో మొత్తం 428 పోస్టులు.

విద్యుత్ సంస్థల్లో ఏఈఈలు: ఏపీ ట్రాన్స్‌కో (200), ఏపీ జెన్‌కో (100), డిస్కంలు (మొత్తం 329) కలిపి 629 పోస్టులు.

ఇతరాలు: ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ కానిస్టేబుల్ (400), అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (50).

నాలుగో విడత: 2,995 పోస్టులు (నోటిఫికేషన్: 2026 అక్టోబర్ 15)

ఈ విడత దాదాపు పూర్తిగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి (మెగా డీఎస్సీ) కేటాయించారు.

పాఠశాల విద్యా శాఖ (2,991 పోస్టులు): సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్జీటీ), స్కూల్ అసిస్టెంట్లు, ఇన్‌స్ట్రక్టర్లు, డీఈవో పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు. సబ్జెక్టుల వారీగా ఖాళీల వివరాలను సంబంధిత డీఎస్సీ నోటిఫికేషన్‌లో ప్రకటిస్తారు.

**వయోజన విద్య: అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు 4 ఉన్నాయి.**

ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం, సంబంధిత శాఖలు వెంటనే ఖాళీల వివరాలు, రోస్టర్ పాయింట్లు, అర్హతలకు సంబంధించిన సమాచారాన్ని నియామక సంస్థలకు అందించాలని ఆదేశించారు. ప్రెసిడెన్షియల్ ఆర్డర్, రిజర్వేషన్ పాలసీ, సర్వీస్ రూల్స్‌ను కచ్చితంగా పాటిస్తూ నియామక ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ భారీస్థాయి నియామక ప్రకటనతో రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులలో కొత్త ఆశలు చిగురించాయి..

## జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీకి రేవంత్ ప్లాన్?



మొదటి పేజీ తరువాయి – జొహ్రాన్ మమ్దానీలతో భేటీలు కూడా ఆయన పర్యటనలో భాగంగా ఉండటమే ఇందుకు కారణంగా కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపినట్లు ఎన్డీటీవీ పేర్కొంది. అమెరికా, బ్రిటన్ పర్యటనలకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కార్యాలయం విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతి కోరింది. బ్రిటన్ పర్యటనకు అంగీకరించిన కేంద్రం అమెరికా టూర్‌కు మాత్రం అనుమతి నిరాకరించింది. అమెరికా పర్యటనలో జేడీ వాన్స్, జొహ్రాన్ మమ్దానీలతో భేటీలను ప్రతిపాదించినప్పటికీ.. ఈ కార్యక్రమాలను విదేశాంగ శాఖతో చర్చించలేదని, రాజకీయ అనుమతి ప్రక్రియలో భాగంగా సమాచారం పంపలేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. విదేశీ పర్యటనలకు అనుమతి ఇచ్చే ముందు ముఖ్యమంత్రి వంటి ప్రజాప్రతినిధుల ప్రతిపాదిత కార్యక్రమాలను విదేశాంగ శాఖ పరిశీలిస్తుంది. పదవికి, పర్యటన ఉద్దేశానికి అనుగుణంగా కార్యక్రమాలు ఉన్నాయా? అన్నది పరిశీలించిన తర్వాతే అనుమతి ఇస్తుంది. ఈ అంశంపై శుక్రవారం విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. రేవంత్‌రెడ్డి బ్రిటన్ పర్యటనకు అనుమతి ఇచ్చామని, అమెరికా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలు కొన్ని ప్రమాణాలకు తగినవిగా ఉండాలని స్పష్టం చేశారు. అమెరికా పర్యటన విషయంలో ఆ ప్రమాణాలు సరిపోలకపోవడంతో అనుమతి నిరాకరించినట్లు వెల్లడించారు. అమెరికాలో తెలుగు ప్రజల సంఖ్య భారీగా ఉండటంతో రేవంత్‌రెడ్డి పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది. అమెరికాలోని భారతీయ అమెరికన్లలో తెలుగు సమాజం సుమారు 14 శాతం ఉంటుందని, 12 లక్షలకు పైగా తెలుగు ప్రజలు అక్కడ ఉన్నారని సమాచారం. అయితే ఈ వ్యవహారం తెలంగాణలో రాజకీయ వివాదానికి దారితీసింది. అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించి, బ్రిటన్ పర్యటనకు అనుమతి ఇవ్వడంపై ప్రశ్నలు తలెత్తాయి. అయితే కేంద్ర ప్రభుత్వ వర్గాలు మాత్రం ఈ నిర్ణయం రాజకీయ కక్షతో తీసుకున్నది కాదని, కేవలం సాంకేతిక అంశాల ఆధారంగానే అమెరికా పర్యటనకు అనుమతి నిరాకరించినట్లు చెబుతున్నాయి.

## అజార్ 'త్యాగం' పేరుతో యువతకు ఉగ్రవాదం ఎర

మొదటి పేజీ తరువాయి – లేదు. పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఐఎస్ఐ అతడిని అజ్ఞాతంలో ఉంచినట్లు భారత నిఘా వర్గాలు గుర్తించాయి. అజార్ బయటకు రాకపోయినా అతడి ప్రసంగాలు, తీవ్రవాద భావజాలాన్ని మాత్రం జైషే మహ్మద్ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. యువతను ఆకర్షించేందుకు వాటినే ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. లష్కరే తోయిబా అధినేత హఫీజ్ సయీద్, హిజ్బుల్ ముజాహిదీన్ అధినేత సయ్యద్ సలాహుద్దీన్‌తో పోలిస్తే అజార్ ప్రసంగాలకు ఎక్కువ ఆదరణ ఉందని నిఘా వర్గాలు పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్ తర్వాత అజార్ పరిస్థితిపై జైష్ కార్యకర్తల్లో అనుమానాలు మొదలయ్యాయి. దీంతో అతడి పాత ప్రసంగాలు, వీడియోలను కొత్తవిగా ప్రచారం చేసినట్లు అధికారులు గుర్తించారు. వాటిపై అనుమానాలు పెరగడంతో తర్వాత వ్యూహాన్ని మార్చారు. అజార్ ఎందుకు అజ్ఞాతంలో ఉన్నాడో కార్యకర్తలకు వివరించడం మొదలుపెట్టారు. కొత్తగా చేర్చుకునే యువతకు అజార్ ప్రసంగాలను పదేపదే వినిపిస్తున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి. అతడి పేరుతో పనిచేయాలని ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్‌లో అజార్ కుటుంబంలో పలువురు చనిపోయిన విషయాన్ని కూడా ప్రచారానికి ఉపయోగిస్తున్నట్లు



వెల్లడించాయి. అజార్ కుటుంబ సభ్యుల మరణాలను 'త్యాగం'గా చూపుతూ యువతలో సానుభూతి పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు. జైష్ కార్యకర్తల మరణాలకు ప్రతీకారం తీర్చుకోవాలంటూ కొత్తవారిని రెచ్చగొడుతున్నట్లు పేర్కొన్నారు.భారత్, పాకిస్థాన్‌లో అజార్ ప్రసంగాలు, రచనలు, తీవ్రవాద భావజాలానికి సంబంధించిన కంటెంట్‌ను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నట్లు నిఘా సంస్థలు గుర్తించాయి. భారత్‌లోని జైష్ ప్రభావిత మాడ్యూళ్లకు కూడా ఈ కంటెంట్‌ను చేరవేస్తున్నట్లు తెలిపాయి. పాకిస్థాన్‌తో సంబంధాలు బయటపడకుండా ఆయా మాడ్యూళ్లు నేరుగా జైష్ పేరుతో కాకుండా ఆ సంస్థ భావజాలం పేరుతో పనిచేయాలని సూచిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## టారిఫ్‌లతోనే అమెరికా ధనిక దేశంగా మారింది

మొదటి పేజీ తరువాయి – వల్లే అమెరికా అత్యంత ధనిక దేశంగా మారిందని, విదేశీ కంపెనీలు తమ తయారీ యూనిట్లను అమెరికాకు తరలించాల్సి వస్తోందని ఆయన స్పష్టం చేశారు. సౌత్ కరోలినాలోని మిర్టిల్ బీచ్‌లో జరిగిన రిపబ్లికన్ పార్టీ ర్యాలీలో ట్రంప్ ప్రసంగించారు. "నాకు అత్యంత ఇష్టమైన పదం టారిఫ్. ఆ పదాన్ని నేను ప్రేమిస్తున్నాను. అది మనల్ని విపరీతంగా ధనవంతుల్ని చేసింది" అని వ్యాఖ్యానించారు. సుంకాల విధానం వల్ల ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా, అమెరికన్లకు ఉద్యోగాలు కూడా లభిస్తున్నాయని ఆయన తెలిపారు. విదేశీ కార్ల తయారీ కంపెనీలకు తాను ఒకటే చెబుతున్నానని ట్రంప్ అన్నారు. "అమెరికాకు కార్లను ఎగుమతి చేయాలంటే 25 శాతం సుంకం కట్టాలి. అది సాధ్యం కాదంటే, ఇక్కడికే వచ్చి మీ కార్ల ఫ్యాక్టరీలను నిర్మించుకోవాలి. ఇప్పుడు సౌత్ కరోలినాలో అదే జరుగుతోంది" అని ఆయన వివరించారు. ఈ విధానం వల్ల దేశవ్యాప్తంగా రికార్డు స్థాయిలో మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమొబైల్ పెట్టుబడులు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ విధానాల వల్ల అమెరికాలోకి సుమారు 19.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయని ట్రంప్ తెలిపారు. దేశవ్యాప్తంగా వందల, వేల సంఖ్యలో ఫ్యాక్టరీలు



నిర్మిస్తుండటంతో నిర్మాణ రంగంలో ఉద్యోగాలు భారీగా పెరిగాయని అన్నారు. నవంబర్‌లో జరగనున్న మధ్యంతర ఎన్నికల్లో డెమొక్రాట్లు గెలిస్తే తాను తెచ్చిన పన్ను, వాణిజ్య విధానాలు తలకిందులవుతాయని, ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్‌లో రిపబ్లికన్ల నియంత్రణ కొనసాగేందుకు తమ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

నిజం
దృష్టి తెలుగు న్యూస్
ఆదివారం 23-08-2026

# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

-అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన జర్నలిజం విద్యార్థులు.



నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి , ఆగస్టు 22: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీలో సీనియర్ జర్నలిస్టు కళ్యాణ్ దాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో జర్నలిజం విద్యార్థిని, విద్యార్థులు అధ్యాపకులు శ్రేయోభిలాషులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈ వారంలో జన్మదినోత్సవాలు జరుపుకున్న మిత్రులు ప్రదీప్, చాకలి హరీష్, అంతర్జాతీయ ఫోటోగ్రఫీ డేని పురస్కరించుకొని ఫోటో జర్నలిస్టులు నవీన్, పవన్ కుమార్ లను కూడా అభినందించి సత్కరించారు. అలాగే ఇటీవల కూకట్పల్లి ప్రెస్ క్లబ్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కూకట్పల్లి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన నాగుల అంజిబాబుని కూడ ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ కళ్యాణ్ ఏర్పాటు చేసిన ఆత్మీయ విందుకు జర్నలిజం విద్యార్థులు హాజరై ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు మిత్రులు మ్యాకం రవికుమార్, జహంగీర్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది, కవి, రచయిత కొండూరి కోటిబాబు, విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక అధ్యక్షురాలు చీకూరి లీలావతి, పర్ఫెక్ట్ అకాడమీ డాక్టర్ పసుపులేటి హరీష్, జర్నలిజం విద్యార్థులు ఎస్ నరేష్, శివ, నదియా, నరసప్ప, రాచూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేగాస్టార్ చిరంజీవి 71 వ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన జనసేన నాయకులు: ముమ్మారెడ్డి ప్రేమ కుమార్






నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 22: శనివారం కూకట్పల్లి నియోజక వర్గం ఖూనదీ కాలని 9 వ ఫేస్ లో మెగా అభిమానుల మహేష్ , శేషాద్రి నాయుడు ఆధ్వర్యంలో అందరి వాడు పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మరెడి ప్రేమ కుమార్ పాల్గొని మెగా అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి , అన్నదాన కార్యక్రమం లో పాల్గొని,చిరంజీవి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయుకులు కొల్లా శంకర్, వేముల మహేష్ ,పోలేబోయిన శ్రీనివాస్, అశోక్ మాదాసు గంగాధర్ , మెగా స్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ లకు సుప్రీం కోర్ట్ గుడ్ న్యూస్..!!



నిజం న్యూస్ హైదరాబాద్ ఆగస్టు 22: పెన్ను పట్టిన,వీడియో కెమెరా పట్టి తమ విధులు రోజు వారి వార్త, న్యూస్ ప్రసారాలు నిర్వహిస్తున్నా వారందరు జర్మలిస్టులే. ఇకపై కావాలనే కక్ష్య తో రాజకీయ నాయకులు, అక్రమ సంపాదన దందాలు చేసే వారు, వివిధ ప్రభుత్వ శాఖల్లో అవినీతి అక్రమాలకు పాల్పడే వాళ్ళ బాగోతలపై నిజాలను నిర్భయంగా వార్త రాసిన, న్యూస్ ప్రసారాలు చేసిన జర్నలిస్ట్ లపై అక్రమ కేసులు చెల్లనేరవని భారత సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. శాటిలైట్ ఛానెల్స్, యూట్యూబ్ న్యూస్ ఛానెల్స్, ప్రింట్ మీడియా సంస్థల్లో పని చేసే జర్నలిస్ట్ లు ఆయా సంఘాల్లో సభ్యత్వం ఉన్న వారు అక్రమ కేసుల లేక నిజ నిరూపణ కేసుల అనేది ఆయా సంఘాల ద్వారా పరిష్కారం కొరకు 7రోజుల్లో నిర్ణయం తీసుకున్నే హక్కులు జర్నలిస్ట్ సంఘాలకే ఉంటుందని, వాళ్ళను కాదని అక్రమ కేసులు పెట్టిన వాళ్ళపై, అట్టి పోలీస్ లపై వేట తప్పదని హెచ్చరించిన సుప్రీం కోర్ట్..!!

# సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలిచిన కూకట్‌పల్లి మెగా ఫ్యాన్స్

నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఆగస్టు 22: పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని కూకట్‌పల్లి మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ రమ్యాగ్రౌండ్స్ నందు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెగా ఫ్యాన్స్ సందీప్, అరవింద్ గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు, కేపీహెచ్‌బీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మెగా అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎంపీ ఈటల రాజేందర్ అభిమానులతో కలిసి కట్ చేసి మెగాస్టార్ చిరంజీవి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవి సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు అభిమానులు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన దాతలను ఎంపీ ఈటెల రాజేందర్ గారు అభినందించి, వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలను యువత మరింతగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్, వద్దేపల్లి రాజేశ్వరరావు స్వయంగా అభిమానులకు అన్నం వడ్డించారు. సేవా కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొని అభిమానులతో కలిసి భోజనాన్ని వడ్డించడం ద్వారా వారి సేవా భావాన్ని చాటుకున్నారు. "మెగాస్టార్ చిరంజీవి తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకోవడంతో పాటు, సేవా కార్యక్రమాల ద్వారా కూడ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన అభిమానులు కూడ అదే స్ఫూర్తితో రక్తదానం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం. చిరంజీవి కి నా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటున్నాను" అని వద్దేపల్లి రాజేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో మెగా అభిమానులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువత, రక్తదాతలు, కెపిహెచ్బి కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.




# స్వయంకృషితో మెట్టు మెట్టు ఎదిగి మెగాస్టార్‌గా నిలిచిన చిరంజీవి ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలి : బండి రమేష్



నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి , ఆగస్టు 22: చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి రమ్య గ్రౌండ్‌లో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు అభిమానుల కోలాహలం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమాన సంఘం నాయకులు మెగా బ్లడ్ క్యాంప్‌ను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ.. మహామహులైన ఎన్టీఆర్, ఏఎన్నార్ వంటి దిగ్గజాలు సినీ రంగాన్ని ఏలుతున్న సమయంలో చిరంజీవి తన స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదుగుతూ, తన ప్రత్యేకమైన నటనతో తెలుగు సినీ పరిశ్రమలో కొత్త ఒరవడిని సృష్టించారని అన్నారు. చిరంజీవి ని కేవలం ఒక నటుడిగా మాత్రమే చూడకూడదని, ఆయన చేసిన అనేక సామాజిక సేవా కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ద్వారా అనేకమందికి రక్తాన్ని అందించి ప్రాణాలను కాపాడిన ఘనత చిరంజీవి కి దక్కుతుందని తెలిపారు. ఎటువంటి సినీ నేపథ్యం లేకుండా తన ప్రతిభ, కృషి, పట్టుదలతో అగ్ర నటుడిగా ఎదిగి మెగాస్టార్‌గా కోట్లాది మంది అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న చిరంజీవి జీవిత ప్రయాణం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని బండి రమేష్ పేర్కొన్నారు. ఆయన సినీ రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా కూడా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమాన సంఘాలు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వేలాది మంది ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గంధం రాజు, రంగమోహన్, సాయిబాబా చౌదరి, అరవింద్ రెడ్డి, తూము మనోజ్, ఎల్. రాజా, నళిని కాంత్, శ్రీనివాస్ బాబు, చావా శ్రీనివాస్, మస్తాన్ రెడ్డి, శివ చౌదరి, హరి ప్రసాద్ నాయుడు, గోపాల్ చౌదరి, కామినేని వాసు, సుజాత, వాణి తదితరులు పాల్గొన్నారు.

# అంజయ్య నగర్ లో నాణ్యత లేకుండా కట్టిన ఆరు అంతస్తుల భవనం కూలి ముగ్గురు దుర్మరణం, పలువురికి గాయాలు

తక్షణమే చనిపోయిన మరియు గాయాలపాలైన వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలి

ఈ దుర్ఘటనకు కారణం అవినీతి అధికారులు, అవినీతి అధికార పార్టీ నాయకులే

ఇకనైనా ప్రభుత్వం,హైడ్రా , సీఎంసీ అధికారులు మేల్కొని అనుమతులు లేని అధిక అంతస్తులు, నాణ్యత లేని కట్టడాలపై చర్యలు తీసుకోవాలని కోరిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్



నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగస్టు 22: శనివారం అంజయ్య నగర్ డివిజన్, అంజయ్య నగర్ కాలనీ లో 50 గజాలలో 6 అంతస్తుల భవనం నాణ్యత లేకుండా కట్టడం వలన భవనం కూలి పక్కన ఉన్న అపార్ట్మెంట్ పై పడిపోయి ఉమేష్ , మోహబాత్ అనే ముగ్గురు మధ్యప్రదేశ్ కార్మికులు చనిపోయారని , పలువురు తీవ్ర గాయాలపాలయ్యారని తెలియగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను ఆదుకోవాలని, ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజయ్య నగర్ గచ్చిబౌలి , హై టెక్ సిటీ ప్రాంతాలకు దగ్గరలో ఉండటం వలన అద్దెలకు ఆశపడి 50 ,60 ,80 ,100 గజాలలో ,6,7,8,9 అంతస్తుల భవనాలు కడుతున్నారని, అడ్డుకుని చర్యలు తీసుకోవాల్సిన అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ రాజకీయ నాయకులు లంచాలకు అలవాటు పడి అడ్డుకోకపోగా అండగా ఉండి ఇలాంటి ఘటనలకు కారకులవుతున్నారని మండిపడ్డారు, ప్రతి సంవత్సరం ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయని, గతంలో కూడా చాలా సార్లు అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్ లలోని అక్రమ కట్టడాలపై కంప్లైంట్లు ఇవ్వడం జరిగిందని అయిన కానీ పట్టించుకునే పరిస్థితి లేదని, ఈ అక్రమ కట్టడాల వలన పార్కింగ్ కు ఇబ్బంది,.రోజు పొంగుతున్న డ్రైనేజ్, సరైన నాళాలు లేవు, కనీసం వాటర్ ట్యాంకర్ వెళ్ళే పరిస్థితి లేదు, అన్ని విధాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇకనైనా అధికారులు మేల్కొని నాణ్యత లేని, అక్రమ అధిక అంతస్తులు భవనాలపై సర్వే నిర్వహించే వాటిని కూల్చివేయాలని డిమాండ్ చేశారు, చనిపోయిన వారికి, ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం గాయాలపాలైన వారికి ఆసుపత్రి ఖర్చులకు సహాయం అందించాలని ప్రభుత్వాన్ని, అధికారాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవి నాయక్, జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు సాగర్, నాయకులు మన్యం కొండ సాగర్, ధనరాజ్, సరోజ రెడ్డి, ఆమని, మల్లికార్జున్, మరియు స్థానిక కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.




# చిరంజీవి 71వ జన్మదినం: కూకట్‌పల్లిలో "ప్రాణాలను కాపాడే సంజీవని" ఉచిత రక్తదాన శిబిరం

నిజం న్యూస్ కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 22, 2026: పద్మవిభూషణ్, డాక్టర్ కొణిదెల శివశంకర వరప్రసాద్, మెగాస్టార్ చిరంజీవి 71వ జన్మదినం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఒక అందమైన సేవా కార్యక్రమం జరిగింది. కెపిహెచ్బి 3వ ఫేజ్‌లోని రామ్యా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరం ఈ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా, ప్రాణాలను రక్షించే పుణ్యకార్యంగా మార్చింది. సందీప్ ధన పాల్, అరవింద్ చెర్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రక్తదానం చేయడం అంటే ఒకరి జీవితంలో ఆశను వెలిగించడం అని అన్నారు. అలాగే, యువత స్వచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో గొప్ప విషయమని, అది సమాజానికి బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. చిరంజీవి సేవా స్ఫూర్తితో నిర్వహించిన ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుంచి అద్భుత స్పందన లభించింది. పలువురు యువకులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, స్థానికులు ఎంతో ఉత్సాహంగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరి వెనుక ఒకే సందేశం కనిపించింది---"జీవితం విలువైనది... కాబట్టి అవసరమైన వారికి చేయూత తప్పనిసరి." ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మందాడి శ్రీనివాస్ రావు, తూము శ్రావణ్ కుమార్, కూకట్‌పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, రాజేష్ రాయ్, పాతూరి గోపి, జున్ను సాయి శ్రీనివాస్, వాలా వాలా నాయుడు, రాంబాబు నాయుడు, ఉపేందర్ రెడ్డి, జి.ఎల్. ఎన్. రెడ్డి, తులసి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కూకట్‌పల్లిలో జరిగిన ఈ చిరంజీవి 71వ జన్మదిన వేడుకల్లో భాగంగా జరిగిన ఈ ఉచిత రక్తదాన శిబిరం మనకు ఒక సందేశం ఇస్తోంది: రక్తదానం అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు---అది ఇంకొకరి జీవితానికి మీరు చూపించే ప్రేమ, సహాయం. అవసరంలో ఉన్న వారి కోసం మనం ముందడుగు వెయ్యాలని.

# అమెరికా వస్తువులపై జీరో టారిఫ్‌కు ఇండియా ఒప్పుకుంది డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన



అమెరికాతో కొత్త వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా వస్తువులపై సుంకాలను సున్నాకి తగ్గించడానికి భారతదేశం ముందుకొచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, దీనిపై భారత ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. ట్రంప్ తన మిడ్‌ఈస్ట్ పర్యటనలో ఖతార్‌లోని దోహాలో జరిగిన వ్యాపార రౌండ్ టేబుల్ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. మొదట ఆపిల్ తన ఐఫోన్ కోసం తయారీ ప్లాంట్లను ఎక్కడ నిర్మించాలనే ప్రణాళికలను చర్చించారు. కాగా కొన్ని వారాల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇండియా నుండి దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 26 శాతం పరస్పర సుంకాన్ని ప్రకటించారు. ఉక్కు, అల్యూమినియంపై అమెరికా సుంకాలకు ప్రతిస్పందనగా కొన్ని అమెరికన్ ఉత్పత్తులపై ప్రతీకార దిగుమతి సుంకాన్ని విధించాలని భారత ప్రభుత్వం ప్రతిపాదించింది. అయితే ఈ చర్య రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం జరుగుతున్న చర్చలపై నీలినీడలు పడే అవకాశం ఉందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ భావిస్తోంది. ఈ విషయంపై అమెరికా భారత్‌తో సంప్రదింపులు జరిపినా లేదా సుంకాలను ఉపసంహరించుకున్నా ఒక తీర్మానం రావచ్చని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ తెలిపింది. లేకపోతే, ఇండియా ప్రతీకార దిగుమతి సుంకాలు జూన్ ప్రారంభంలో అమల్లోకి రావచ్చు. ఇది అమెరికా ఎగుమతిదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నిర్ణయం వాణిజ్య ఘర్షణలను మరింత తీవ్రతరం చేస్తుంది. ఉక్కు, అల్యూమినియం వాటి ఉత్పన్న ఉత్పత్తులపై అమెరికా విధించే భద్రతా సుంకాలను లక్ష్యంగా చేసుకుని ఒక ముఖ్యమైన చర్యలో అమెరికాకు మంజూరు చేసిన వాణిజ్య రాయితీలను నిలిపివేయాలనే ఉద్దేశ్యాన్ని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రపంచ వాణిజ్య సంస్థ౹ తెలియజేసింది. ప్రతిపాదిత రాయితీల సస్పెన్షన్ ఎంపిక చేసిన %ఖా% ఉత్పత్తులపై సుంకాలను పెంచే రూపంలో ఉండవచ్చు. ఇండియా ఇంకా ఆ వస్తువుల జాబితా వెల్లడించనప్పటికీ, 2019లో ఇదే విధమైన చర్యలో బాదం, యాపిల్స్ నుండి రసాయనాల వరకు 28 ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించింది.

# జియో నుంచి రెండు అద్భుతమైన ప్లాన్స్.. ఏడాది వ్యాలిడిటీ.. నెలకు కేవలం రూ.155



ఈ ప్లాన్ ఒక సంవత్సరం అంటే పూర్తి 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఉచిత కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో కూడా వినియోగదారులకు జియో సినిమా, జియో టీవీ ఉచిత సౌకర్యం లభిస్తుంది. పదే పదే.. జియో తన కస్టమర్ల కోసం రెండు కొత్త ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఈ ప్లాన్లు డేటా అవసరం లేకుండా కాల్స్, మాత్రమే ఉపయోగించే వ్యక్తుల కోసం రూపొందించింది. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఈ ప్లాన్లు ప్రారంభించింది. దీనిలో అన్ని టెలికాం కంపెనీలు చౌక కాల్స్, లతో రీఛార్జ్‌లను అందించాలని కోరాయి.

**మొదటి ప్లాన్: రూ. 458:**

ఈ ప్లాన్‌లో కస్టమర్లకు 84 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. ఇందులో అపరిమిత వాయిస్ కాలింగ్, 1000 ఉచిత ఉన్నాయి. దీనితో పాటు, వినియోగదారులు వంటి వీడియో యాప్‌లకు ఉచిత యాక్సెస్‌ను కూడా పొందుతారు. డేటా అవసరం లేకుండా కాల్స్ చేయడం, పంపడం మాత్రమే ఇష్టపడే వారికి ఈ ప్లాన్ చాలా ఉపయోగకరంగా ఉంటుంది. దీనితో పాటు, ఈ ప్లాన్ భారతదేశంలోని ఏ నెట్‌వర్క్‌లోనైనా ఉచిత జాతీయ రోమింగ్ సౌకర్యాన్ని కూడా కలిగి ఉంది. ఈ ప్లాన్ ఖర్చు రోజుకు 5 రూపాయలు.

**రెండవ ప్లాన్ రూ. 1958**

ఈ ప్లాన్ ఒక సంవత్సరం అంటే పూర్తి 365 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత వాయిస్ కాలింగ్, 3600 ఉచితలను కూడా అందిస్తుంది. ఈ ప్లాన్‌లో కూడా వినియోగదారులకు జియో సినిమా, జియో టీవీ ఉచిత సౌకర్యం లభిస్తుంది. పదే పదే రీఛార్జ్ చేసుకోవాలనుకోని వారికి ఈ ప్లాన్ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది ఏడాది పొడవునా కాల్స్, మెసేజ్‌ల టెన్షన్‌ను తొలగిస్తుంది. ఈ ప్లాన్ ఖర్చు రోజుకు రూ.5, అంటే నెలకు రూ.155. ఈ కొత్త ప్లాన్‌లతో పాటు, జియో తన పాత రూ.479, రూ.1899 ప్లాన్‌లను నిలిపివేసింది. రూ.479 ప్లాన్ 84 రోజుల చెల్లుబాటుతో 6% డేటాను అందించగా, రూ.1899 ప్లాన్ 336 రోజుల చెల్లుబాటుతో 24% డేటాను అందించింది.

**ఈ ప్రణాళిక ఎవరికి పని చేస్తుంది?**

జియో ఈ కొత్త వాయిస్-ఓన్లీ ప్లాన్‌లు మొబైల్‌ను మాట్లాడటానికి, పంపడానికి మాత్రమే ఉపయోగించే వ్యక్తుల కోసం. ఇది తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యాలను పొందేందుకు వీలు కల్పిస్తుంది. తరచుగా రీఛార్జ్ చేసుకునే ఇబ్బంది నుండి వారికి ఉపశమనం కలిగిస్తుంది. ఈ ప్రణాళికలు సీనియర్ సిటిజన్లు, సాధారణ వినియోగదారులు, ఫీచర్ ఫోన్ వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటాయి.

# అమ్మకానికి భూములు.. రూ.1,000 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యం




న్యూఢిల్లీ/ముంబై, మే 15 : పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ టెలికం సంస్థలు భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్), మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్ (ఎంటీఎన్ఎల్) స్థిరీకరణకు.. వాటి భూములను అమ్మే దిశగా కేంద్ర ప్రభుత్వం వెళ్తున్నది. ఇందులో భాగంగానే ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) దాదాపు రూ.1,000 కోట్ల విలువైన భూములను విక్రయించాలని చూస్తున్నట్టు సంబంధిత అధికారి ఒకరు చెప్తున్నారు. తద్వారా ఆయా సంస్థల రుణ భారాన్ని తగ్గించవచ్చని, వాటి ద్రవ్యలభ్యతను కూడా పెంచవచ్చని అంటున్నారు. ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల శాఖ (డీపీఈ) భూములను గుర్తించగా.. వీటిని వీలైతే అమ్మడమో లేదా లీజుకు ఇవ్వడమో చేసే ఆలోచనలో మోదీ సర్కారు ఉన్నది. కాగా, బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌కు దేశంలోని ప్రధాన నగరాల్లో భూములుండగా.. 2-3 చోట్ల భూములను అమ్మకానికి తీసుకురాబోతున్నారు. ఈ ఏడాదిలోనే వీటిని అమ్మవచ్చని, రూ.1,000 కోట్లు రావచ్చని అంచనా.

**సర్కారీ వైఫల్యం**

ప్రభుత్వ సంస్థలే అయినప్పటికీ మార్కెట్‌లో ప్రైవేట్ రంగ కంపెనీలతో పోటీపడలేక బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ చతికిలపడ్డాయి. అయితే ఇందుకు కారణం కేంద్ర ప్రభుత్వ పెద్దలేనన్న విమర్శలు ఆయా సంస్థల ఉద్యోగ సంఘాలు, ఆర్థిక విశ్లేషకుల నుంచి గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా స్పెక్ట్రం కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇవ్వకపోవడం చాలాచాలా నష్టపర్చిందన్న వాదనలున్నాయి. దీంతో ఏండ్ల తరబడి నెట్‌వర్క్‌ను విస్తరించలేక, సిగ్నలింగ్ లోపాలతో సబ్‌స్ర్కైబర్లు దూరమైపోతున్నారు. మరోవైపు ఆదాయం లేక, నిర్వహణ భారమై అప్పుల ఊబిలో కూరుకుపోయాయని చెప్తున్నారు. రుణ చెల్లింపుల్లో ఎంటీఎన్ఎల్ విఫలమవుతుండటంతో రుణదాతల (బ్యాంకర్లు)తో క్యాబినెట్ సెక్రటరీ టీవీ సోమనాథన్ శుక్రవారం సమావేశమవుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది.

గత ఏడాది నవంబర్ నాటికి బీఎస్ఎన్ఎల్ రుణ భారం రూ.23,297 కోట్లు.

ఈ ఏడాది మార్చి 31 నాటికి రూ.33,000 కోట్లు దాటిన ఎంటీఎన్ఎల్ మొత్తం అప్పులు.

బ్యాంకులకు రూ.8,346 కోట్లను చెల్లించడంలో విఫలమైన ఎంటీఎన్ఎల్.

# స్టన్నింగ్ లుక్స్‌తో కిర్రాక్ ఫీచర్స్‌తో నయా బైక్స్.. ఫీచర్స్ తెలిస్తే మైండ్ బ్లాంక్











భారతదేశంలో యువత బైక్ రైడింగ్‌ను అమితంగా ఇష్టపడుతున్నారు. ముఖ్యంగా గ్రామాలకు తగ్గతున్న ప్రజారవాణా సౌకర్యాల నేపథ్యంలో ప్రతి ఇంటికి ఓ బైక్ ఉండడం పరిపాటిగా మారింది. అలాగే ఈ బైక్స్ మైలేజ్‌తో పాటు సూపర్ లుక్స్‌తో ఉండాలని కొనుగోలుదారులు కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో 125 సీసీ వెర్షన్‌లో భారత్‌లో అందుబాటులో ఉన్న టాప్ బైక్స్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. హీరో ఎక్స్ట్రీమ్ 125 ఆర్ అధునాతన ట్యాంక్ ఎక్స్‌టెన్షన్లతో ఉంటుంది. ముఖ్యంగా స్టైలిష్ ఎల్ఈడీ లైటింగ్ యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ 124.7 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. ఈ బైక్ 11.4 హెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 96,425 (ఎక్స్-షోరూమ్)గా ఉంది. హీరో ఎక్స్ట్రీమ్ 125 ఆర్ అధునాతన ట్యాంక్ ఎక్స్‌టెన్షన్లతో ఉంటుంది. ముఖ్యంగా స్టైలిష్ ఎల్ఈడీ లైటింగ్ యువతను అమితంగా ఆకర్షిస్తుంది. ఫుల్ ఎల్ఈడీ లైటింగ్ 124.7 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. ఈ బైక్ 11.4 హెచ్‌పీ, 10.5 ఎన్ఎం టార్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 96,425 (ఎక్స్-షోరూమ్)గా ఉంది.

1 / 5

హెరిండా ఎస్‌పీ-125 బైక్ స్పోర్టీ డిజైన్, చక్కని గ్రాఫిక్స్, క్రిస్పీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో ఆకట్టుకుంటుంది. ఈ బైక్ 10.9 పీఎస్, 10.9 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 123.94 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. అలానే ఈ బైక్ ధర రూ. 92,678 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది. హెరిండా ఎస్‌పీ-125 బైక్ స్పోర్టీ డిజైన్, చక్కని గ్రాఫిక్స్, క్రిస్పీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్‌తో ఆకట్టుకుంటుంది. ఈ బైక్ 10.9 పీఎస్, 10.9 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 123.94 సీసీ ఇంజిన్ ఈ బైక్ ప్రత్యేకత. అలానే ఈ బైక్ ధర రూ. 92,678 (ఎక్స్-షోరూమ్) నుండి ప్రారంభమవుతుంది.

2 / 5

బజాజ్ పల్సర్ ఎన్ఎస్-125 బైక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు అనువుగా ఉండేలా డిజైన్ చేశారు. రేసింగ్ లుక్‌తో పెరిమీటర్ ఫ్రేమ్, అగ్రెసివ్ బాడీవర్క్ ఆకట్టుకుంటాయి. 124.45 సీసీ ఇంజిన్‌తో వచ్చే ఈ బైక్ 11.99 పీఎస్, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 99,994 (ఎక్స్-షోరూమ్) ధర నుంచి అందుబాటులో ఉంటుంది. బజాజ్ పల్సర్ ఎన్ఎస్-125 బైక్ కాలేజీకి వెళ్లే విద్యార్థులకు అనువుగా ఉండేలా డిజైన్ చేశారు. రేసింగ్ లుక్‌తో పెరిమీటర్ ఫ్రేమ్, అగ్రెసివ్ బాడీవర్క్ ఆకట్టుకుంటాయి. 124.45 సీసీ ఇంజిన్‌తో వచ్చే ఈ బైక్ 11.99 పీఎస్, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్ ధర రూ. 99,994 (ఎక్స్-షోరూమ్) ధర నుంచి అందుబాటులో ఉంటుంది.

3 / 5

బజాజ్ పల్సర్ ఎన్-125 సూపర్ స్టైలిష్ లుక్‌తో వస్తుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎడ్జీ ఇంధన ట్యాంక్ వంటివి బైక్ లుక్‌ను ప్రీమియంగా చేస్తుంది. ఈ బైక్ 11.8 హెచ్‌పీ, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 124.58 సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్పై నడుస్తుంది. ఈ బైక్ ధర దాదాపు రూ. 93,158 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది. బజాజ్ పల్సర్ ఎన్-125 సూపర్ స్టైలిష్ లుక్‌తో వస్తుంది. ఎల్ఈడీ డీఆర్ఎల్‌లు, ఎడ్జీ ఇంధన ట్యాంక్ వంటివి బైక్ లుక్‌ను ప్రీమియంగా చేస్తుంది. ఈ బైక్ 11.8 హెచ్‌పీ, 11 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేసే 124.58 సీసీ ఎయిర్ కూల్డ్ ఇంజిన్పై నడుస్తుంది. ఈ బైక్ ధర దాదాపు రూ. 93,158 (ఎక్స్-షోరూమ్) ప్రారంభ ధరతో అందుబాటులో ఉంటుంది.

4 / 5

టీవీఎస్ రైడర్ 125 కమ్యూటర్ బైక్ గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తుంది. ఫంకీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, షార్ప్ బాడీ లైన్స్, డిజిటల్ డిస్ప్లే, సీటు కింద స్టోరేజీ ఫెసిలిటీలు అందుబాటులో ఉన్నాయి. 124.8 సీసీ ఇంజిన్ ద్వారా వచ్చే ఈ బైక్ 11.22 హెచ్‌పీ, 11.75 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రోజువారీ రైడ్లకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 87,010 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. టీవీఎస్ రైడర్ 125 కమ్యూటర్ బైక్ గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తుంది. ఫంకీ ఎల్ఈడీ హెడ్ ల్యాంప్, షార్ప్ బాడీ లైన్స్, డిజిటల్ డిస్ప్లే, సీటు కింద స్టోరేజీ ఫెసిలిటీలు అందుబాటులో ఉన్నాయి. 124.8 సీసీ ఇంజిన్ ద్వారా వచ్చే ఈ బైక్ 11.22 హెచ్‌పీ, 11.75 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల రోజువారీ రైడ్లకు అనుగుణంగా ఉంటుంది. ఈ బైక్ ధర రూ. 87,010 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది.

# ఇందులో నెలకు రూ.5000 ఇన్వెస్ట్ చేస్తే కోటి రూపాయలు!



ప్రతి ఒక్కరికి లక్షాధికారి కావాలనే కోరిక ఉంటుంది. కానీ అందరికి సాధ్యం కాకపోవచ్చు. కొన్ని మార్గాల ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం ఉంటుంది. కొన్నింటిలో ఇన్వెస్ట్‌మెంట్ చేస్తే మంచి రాబడి పొందవచ్చంటున్నారు నిపుణులు. అది చాలా చిన్న మొత్తం అయినప్పటికీ, అది కూడా ప్రతి నెలా మీరు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టవలసిన అవసరం లేదు. ఇప్పుడు మీరు లక్షాధికారి ఎలా అవుతారో మరింత తెలుసుకుందాం. ప్రతి వ్యక్తి తమ నెలవారీ ఆదాయంలో కొంత భాగాన్ని ఆదా చేసి మంచి ప్రణాళికలో పెట్టుబడి పెట్టాలి. మంచి ప్రణాళికలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీ భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవచ్చు. మీరు మంచి లాభాలను కూడా పొందవచ్చు. పెట్టుబడి పెట్టడానికి ప్రజలకు అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. చాలా మంది పోస్ట్ ఆఫీస్ పథకాలలో పెట్టుబడి పెడితే, చాలామంది బ్యాంక్ లలో పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడతారు. అదే సమయంలో మ్యూచువల్ ఫండ్ %ూ×్రూ%లలో పెట్టుబడి పెట్టడం ప్రజలలో బాగా ప్రాచుర్యం పొందుతోంది.

**మ్యూచువల్ ఫండ్లలో %ూ×్రూ% పెట్టుబడికి మంచి ఎంపిక.**

ఈ రోజుల్లో చాలా మంది మ్యూచువల్ ఫండ్ లలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడుతున్నారు. మరోవైపు మీరు చాలా కాలం పాటు మ్యూచువల్ ఫండ్ క్రమం తప్పకుండా పెట్టుబడి పెడితే, మీరు కోట్ల రూపాయల నిధులను కూడబెట్టుకోవచ్చు. మ్యూచువల్ ఫండ్లలో దీర్ఘకాలిక పెట్టుబడి సిప్ ద్వారా గరిష్టంగా 12 శాతం రాబడిని పొందవచ్చు. ఇది మార్కెట్ లింక్డ్ పథకం. అటువంటి సందర్భంలో మార్కెట్‌ను బట్టి రాబడి కూడా హెచ్చుతగ్గులకు లోనవుతుంది.

**5000 సిప్‌తో కోటి రూపాయలు:**

మీరు మ్యూచువల్ ఫండ్ నెలకు రూ. 5000 దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెడితే, మీరు రూ. 1 కోటి వరకు నిధిని కూడబెట్టుకోవచ్చు. దీని కోసం, మీరు వరుసగా 27 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 5000 పెట్టుబడి పెట్టాలి. మీరు వరుసగా 27 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 5,000 పెట్టుబడి పెడితే మీరు మొత్తం రూ. 16,20,000 పెట్టుబడి పెడతారు. 12 శాతం రేటుతో మీరు 27 సంవత్సరాల తర్వాత మొత్తం రూ. 1,08,11,565 నిధిని అందుకుంటారు. దీనిలో మీకు మొత్తం రూ. 91,91,565 లాభం లభిస్తుంది టాప్-అప్ సాధారణ కంటే భిన్నంగా ఉంటుంది. టాప్-అప్ ద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం వల్ల ఎక్కువ లాభాలు వస్తాయి. నిజానికి, టాప్-అప్ %ూ×్రూ%లో మీరు ప్రతి నెలా మీ 10 శాతం పెంచాలి.

**మీ అద్దెదారు, ఉద్యోగి మీకు ఇచ్చే ఆధార్ నకిలీదా? కాదా? గుర్తించడం ఎలా?**

మీరు వరుసగా 20 సంవత్సరాలు ప్రతి నెలా రూ. 10,000 పెట్టుబడి పెడితే, మీరు మొత్తం రూ. 24 లక్షలు పెట్టుబడి పెడతారు. మీరు 12 శాతం రాబడిని పొందితే 20 సంవత్సరాల తర్వాత మీకు మొత్తం రూ. 99.91 లక్షలు లభిస్తాయి. దీనిలో మీకు రూ. 75.91 లక్షల లాభం లభిస్తుంది.

# ఎండలతో కార్లకు తీవ్ర నష్టం.. ఈ చిట్కాలు పాటిస్తే ఉపశమనం..



వేసవి నేపథ్యంలో ఎండలు విపరీతంగా పెరిగిపోయాయి. ఉదయం 8 గంటలు దాటితే చాలు సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ఒక మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ రోడ్లపై జన సంచారం కనిపించడం లేదు. అత్యవసర పనులైతే తప్ప మామూలుగా ఎవ్వరూ బయటకు రావడం లేదు. ఎండ వేడిమి నుంచి రక్షించుకోవడానికి ప్రజలు అనేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అయితే ఎండ వల్ల మనుషులకే కాదు కార్లకు కూడా అనేక నష్టాలు కలుగుతాయి. వాటిని కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఈ నేపథ్యంలో ఎండ నుంచి కార్లను రక్షించుకునే చిట్కాలను ఇప్పుడు తెలుసుకుందాం. దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో ప్రస్తుతం 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇలాంటి సమయంలో కార్లను కూడా చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. ఎండలో డ్రైవింగ్ చేయడం వల్ల మీకు అసౌకర్యం కలగడంతో పాటు కారుకూ నష్టం వాటిల్లుతుంది. ముఖ్యంగా విండ్ షీల్డ్ పగుళ్లు తీస్తుంది. పెయింట్ వాడిపోయే ప్రమాదం ఉంది. అధిక వేడి కారణంగా టైర్లు హీటెక్కిపోతాయి. ఇలాంటి సమయంలో ఈ కింద తెలిసిన విధంగా కార్లను సంరక్షించుకోవాలి. ఎండా కాలంలో కారును వాడకుండా ఇంటిలోనే ఉంచడం కుదరదు. మన అవసరాలకు అనుగుణంగా దాన్ని ఉపయోగించుకోవాలి. కాబట్టి సాధ్యమైనంత వరకూ కారును నీడ కింద పార్కు చేయాలి. ఎందుకంటే సుమారు 30 నిమిషాల పాటు కారు ఎండలో ఉంటే లోపలి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయి. ప్రయాణం సమయంలో ఒక అరగంట పాటు చెట్ల కింద ఆపడం వల్ల మీతో పాటు కారుకు మంచి జరుగుతుంది. క్యాబిన్ చల్లబడడమే కాకుండా పెయింట్, డాష్ బోర్డు లో పగుళ్లు రాకుండా ఉంటాయి. పార్కింగ్ చేసే ప్రదేశాల్లో నీడ లేనప్పుడు సన్ షేడ్ లు, విండో వైజర్లను ఉపయోగించుకోవాలి. ఇవి సూర్యరశ్మిని నిరోధించి, కారు లోపలి భాగాన్ని చల్లగా ఉంచుతాయి. ముందు వెనుక ఉన్న కిటికీలపై వీటిని ఉంచడం మంచిది. అదే సమయంలో స్టీరింగ్ వీల్, సీట్లపై తువాళు కప్పడం మర్చిపోవద్దు. తువాళ్లపై నీటిని చల్లడం వల్ల మరింత చల్లదనం అందుతుంది. ఈ పద్ధతులు కారు లోపల భాగం వేడెక్కకుండా చూడటానికి ఎంతో సహాయ పడతాయి.

**ఒక్కసారి ఛార్జ్‌తో 449 కిలోమీటర్లు జాలీ జాలీగా..**

బయట గాలి కారు లోపలకు వెళ్లడానికి వీలుగా, లోపలి భాగం వేడెక్క కుండా ఉండేందుకు కొద్దిగా కిటికీల తెరవడం చాలా మంచిది. దీని వల్ల లోపలి గాలి బయటకు, బయట గాలి లోపలకు వెళ్లి ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. ఇటీవల సౌరశక్తితో పనిచేసే ఫ్యాన్లు ఎక్కువగా తయారవుతున్నాయి. వాటిని కారులో ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రయోజనం కలుగుతుంది. ఇంజిన్ ఆఫ్ లో ఉన్నప్పుడు క్యాబిన్ ఉష్ణోగ్రతను సరి చేస్తాయి. ఎండలో పార్కు చేసిన సమయంలోనూ ఉపయోగపడతాయి.

# మీ అద్దెదారు, ఉద్యోగి మీకు ఇచ్చే ఆధార్ నకిలీదా? కాదా? గుర్తించడం ఎలా?




ఈ రోజుల్లో చాలా మంది నకిలీ ఆధార్ కార్డులను తయారు చేసుకుంటున్నారు. సాధారణంగా ఎవరైనా ఇంట్లో అద్దెకు దిగితే ఇంటి యజమాని ఆధార్ కార్డు జిరాక్స్‌ను అడుగుతాడు. అలాంటి సమయంలో అద్దెకు ఉండేవారు, లేదా ఉద్యోగులు నకిలీ ఆధార్‌కార్డును సమర్పించుకుంటారు. మరి వారి ఆధార్ నకిలీదా? ఒరిజినలా? తెలుసుకోవడం ఎలా? ఆధార్ కార్డు ఒక ముఖ్యమైన పత్రం. నేడు అది ప్రతి భారతీయుడి గుర్తింపుతో ముడిపడి ఉంది. ఏ పనికైనా ఆధార్ కార్డు ఖచ్చితంగా అవసరం. అటువంటి పరిస్థితిలో చాలా మంది స్కామర్లు, బయటి వ్యక్తులు నకిలీ ఆధార్ కార్డుల సహాయం తీసుకుంటున్నారు. అందువల్ల ఆధార్ కార్డును ధృవీకరించడం ముఖ్యం. ఇంటి నుండే వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా ఆధార్ కార్డును ఎలా ధృవీకరించాలో తెలుసుకుందాం.

**మొబైల్ యాప్ ద్వారా ఎలా ధృవీకరించాలి?**

**ఆధార్ కార్డును నియంత్రించే సంస్థ యాప్‌ను ప్రారంభించింది. ఈ యాప్ ద్వారా మీరు నకిలీ ఆధార్ కార్డును క్షణాల్లో తెలుసుకోవచ్చు.**

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

2..డౌన్‌లోడ్ చేసుకున్న తర్వాత మీరు లాగిన్ అవ్వాలి.

3. లాగిన్ అయిన తర్వాత, మీరు ఇక్కడ ఇచ్చిన మై ఆధార్ విభాగానికి వెళ్లాలి.

4. ఇక్కడ మీరు ఆధార్ వివరాలు, స్థానాన్ని నమోదు చేయాలి.

5.ఆ తర్వాత ఆధార్ కార్డు నకిలీదా కాదా అని మీకు తెలుస్తుంది.

**కోడ్‌తో తనిఖీ చేయాలా?**

ఇప్పుడు కొత్త ఆధార్ కార్డులో ద్వారా కోడ్ కూడా అందించింది. ఆ వ్యక్తికి సంబంధించిన మొత్తం సమాచారం ఈ కోడ్‌లో ఉంటుంది. వీటిలో పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోటో మొదలైనవి ఉన్నాయి.

1. ముందుగా మీరు ప్లే స్టోర్ నుండి ఆధార్ స్కానర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

2. దీని తర్వాత ఈ యాప్ ద్వారా ఆధార్ కార్డులో ఇచ్చిన కోడ్‌ను స్కాన్ చేయండి.

3. ఆ తర్వాత మీరు వివరాలను చూస్తారు. కానీ ఈ ఆధార్ కార్డు నకిలీదైతే, కోడ్ స్కాన్ చేసిన తర్వాత కూడా ఎటువంటి సమాచారం కనిపించదు.

ఈ విధంగా మీరు నకిలీ ఆధార్ కార్డును గుర్తించవచు